
7. ఈ క్రింది పట్టిక ఆధారంగా ప్రశ్నకు సమాధానము రాయుము.

(2)

| వర్గీకరణ | ప్రజల సంఖ్య | శాతం |
|---|---|---|
| మొత్తం జనాభా | a.1,028,610,328 | |
| మొత్తం వలస | b.307,149,736 | 29.9 |
| రాష్ట్రంలోనే వలసపోయినవారు | c. 258,641,103 | 84.2 |
| రాష్ట్రం బయటినుంచి వలస వచ్చిన వారు | d.? | 13.8 |
| ఇతర దేశాల నుంచి వలస వచ్చిన వారు | e. 6,166,930 | 2.0 |

ప్రశ్న:- అంతర్గత వలసల శాతం ఎంత?

8. ఈ క్రింది భారతదేశ పటం చూసి మీరు ఏమి గమనించారో తెల్పండి.
(లేదా)




ప్రశ్న: ఈ రెండు కనుమల మధ్య ఏ విధమైన వ్యత్యాసాన్ని గమనించారు?

9. భాషా ప్రాతిపదికపై ఏర్పడిన మొదటి రాష్ట్రం
1) తమిళనాడు 2) ఆంధ్ర 3) తెలంగాణ 4) మహారాష్ట్ర.

10. ఈ క్రిందివాటిలో చైనాతో సంబంధం లేని అంశం ఏది?
1) లాంగ్ మార్చ్ : 1934-35
2) చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు: 1905
3) రక్తపంకిలమైన ఆదివారం : 1921.

11. ఈ క్రింది అంశాలను వాటి కాలక్రమానుసారం రాయండి.
రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు, మొదటి సాధారణ ఎన్నికలు, రాజ్యాంగం అమలులోకి రావడం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ రచనా కమిటీ అధ్యక్షుడిగా నియమింపబడడం.

12. ఈ కింది సమాచారం ఆధారంగా సమాధానం రాయండి.

| | |
|---|---|
| 1990 | రామ జన్మభూమి రథయాత్ర |
| 1990 | ఆర్థిక సరళీకరణ |
| 1991 | రాజీవ్ గాంధీ హత్య, P.V. నరసింహారావు ప్రధానమంత్రి కావడం. |
| 1992 | బాబ్రీ మసీదు కూల్చివేత. |

ప్రశ్న:- 1992 లో జరిగిన సున్నితమైన సంఘటన ఏది?

## సెక్షను : II

సూచనలు :- 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము
2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు 8×2=16

13 శిశు మరణాల రేటు అనగానేమి?

(3)

14 ఈ క్రింది పేరా చదివి ఖాళీలను పూరింపుము.

ప్రభుత్వం విధించిన అవరోధాలను, పరిమితులను తొలగించటాన్ని ఆర్థిక సరళీకరణ అంటారు. సరళీకృత విధానాల ఫలితంగా తాము ఏమి ఎగుమతి, దిగుమతి చెయ్యదలచుకున్నారో ఆ వ్యాపారులు, వాణిజ్యం చేసేవారు స్వేచ్ఛగా నిర్ణయించు కోవచ్చు. అంతకు ముందుతో పోలిస్తే చాలా తక్కువ పరిమితులను ప్రభుత్వం విధిస్తుంది కాబట్టి దీనిని 'సరళీకృత ఆర్థిక విధానం' అంటారు.

ప్రశ్న:- భారతదేశంలో ఆర్థిక సరళీకరణను ప్రారంభించినది ______
ఈ కార్యక్రమం ______ లో ప్రారంభమైంది.

15 భూగర్భ జలాలు ఉమ్మడి వనరులుగా పరిగణించాలి - మీ అభిప్రాయాన్ని రాయండి?


16. మీ ప్రాంతంలో నీటిని ఏ మార్గాలలో విక్రయిస్తారు? ఎందుకు?

17 భూగోళం వేడెక్కడం గురించి నినాదాలు రాయండి?

18 విధాన పక్షవాతం అనగానేమి?

19 నాజీ జర్మనీల చేతిలో యూదులు ఏవిధమైన వేధింపులకు గురయ్యారు? ప్రతి దేశంలోనూ కొంతమంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూడబడుతున్నారా? $AS_4$

20 ఈ క్రింది ప్రపంచ పటం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.




a) 1971 లో ఏ దేశ స్వాతంత్ర్యం కోసం భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధం చేసింది.

b) అంతర్జాతీయ న్యాయస్థానం ఈ దేశంలో కలదు.

## సెక్షను - III

సూచనలు:- 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము 8×4=32

2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు

21) మైరా పైబీ ఉద్యమం గురించి రాయండి?

22 AGW విషయంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఏమిటి?


23 క్రింద ఇవ్వబడిన సమాచారం ఆధారంగా రేఖా చిత్రం గీయండి?

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

24 బరువు తక్కువగా ఉండటానికి, ఆహార అందుబాటుకు మధ్య గల సంబంధాన్ని తెలియజేయటానికి మీ ప్రాంతంనుంచి ఒక ఊహాజనిత ఉదాహరణను ఇవ్వండి. $AS_4$

25 భారతదేశ విభజనకు దారితీసిన కారణాలు పేర్కొనండి?

26 ఈ క్రింది బార్ గ్రాఫు ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.




గ్రాఫ్ 1 యుద్ధ మరణాలు 1500 - 1999
యుద్ధ మరణాలు, మిలియన్లలో ప్రతి వెయ్యిమందికి మరణాలు

a) గ్రాఫ్ దేనిని వివరిస్తుంది?

b) 1990-99 మధ్య యుద్ధ మరణాలు అధికంగా ఉండడానికి కారణాలేమిటి?

c) 1900-1999 మధ్య యుద్ధ మరణాల సంఖ్య ఎన్ని మిలియన్లుగా ఉంది


d) 1800-1899 మధ్య ప్రతి వెయ్యిమంది ప్రజలకు ఎంతమంది మరణించారు.

27 ఈ క్రింది పట్టికను సరైన సమాచారంతో నింపండి.

| | |
|---|---|
| ఇంగ్లండులోని రెండు ప్రధాన రాజకీయ పార్టీలు | |
| ఫాసిజం మద్దతుదారుడు | |

28. భారతదేశ పటం ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(5)




a) భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని గుర్తించండి?

b) సైలెంట్ వ్యాలీ ఉద్యమం ప్రారంభమైన రాష్ట్రం పేరేమి?

## సెక్షను - III

సూచనలు:- 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు $5\times8=40$

29 a) హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణ పరిస్థితులు ఎలా ఉండేవి?

(లేదా)

29 b) నైపుణ్యం కలిగిన కార్మికులు మాత్రమే అభివృద్ధి చెందిన దేశాలకు వలస వెళుతున్నారు? నైపుణ్యం లేని కార్మికులు ఎందుకు వెళ్ళడం లేదు?

30. a) తీవ్ర మాంద్యంలో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి? నాజీ పాలకులు, హిట్లర్ వాటిని ఎలా ఉపయోగించుకున్నారు?

(లేదా)

b) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ అధికారంలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

31. a) ఈ క్రింది పేరాను చదివి ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు రాయండి.

స్థితి ఏ ఒక్క పార్టీకి లేదు. 1989 నుంచి జాతీయస్థాయిలో ఏర్పడిన ప్రభుత్వాలన్నీ సంకీర్ణ/మైనారిటీ ప్రభుత్వాలే. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యటానికి అనేక జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలవవలసి వచ్చేది. దీనర్థం అనేక పార్టీల రాజకీయ సిద్ధాంతాలను, కార్యక్రమాలను కలుపుకుని కనీస ఒప్పందాలకు రావలసి వచ్చేది. దాంతో ఏ ఒక్క పార్టీ తన పూర్తి పంథాను కొనసాగించటానికి వీలులేక కొంతవరకు తగ్గించుకోవలసి వచ్చేది. దీనివల్ల రాజకీయాలు, విధానాలలో అనేక దృష్టికోణాల పట్ల కేంద్ర ప్రభుత్వాలు సున్నితత్వంతో వ్యవహరించవలసి వచ్చింది. అదే సమయంలో దీనివల్ల ఎంతో అస్థిరత కూడా నెలకొంది. చిన్న

ప్రశ్న:- "సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అస్థిరతకు కారణమవుతాయి" - మీ అభిప్రాయాన్ని తెల్పండి

(లేదా) 6

బి) ఈ క్రింది పేరా చదివి రాజ్యాంగ సవరణ విధానం పై మీ అభిప్రాయాన్ని తెల్పండి.

చట్టాలను అప్పుడప్పుడు సవరించాల్సిన అవసరం ఏర్పడుతుందని రాజ్యాంగ నిర్మాతలు గుర్తించారు. కాబట్టి చట్టాలను, రాజ్యాంగంలోని అధికరణాలను సవరించటానికి కూడా అది అవకాశం కల్పించింది. శాసన సభలలో సగంకంటే ఎక్కువ మంది ఆమోదంతో తరచు చట్టాలు చెయ్యవచ్చు. అయితే రాజ్యాంగంలోని అధికరణాల సవరణను పార్లమెంటు మాత్రమే చేపట్టాలి. అంతేకాకుండా రాజ్యసభ, లోక్‌సభల రెండింటిలో మూడింట రెండు వంతుల సభ్యుల ఆమోదం అవసరం. కొన్ని అధికరణాలను రాష్ట్ర శాసన సభలు అంగీకరించిన తరువాత (లేదా రాటిపై చేసిన తరువాత) మాత్రమే సవరించవచ్చు. అంతేకాకుండా ఇతర చట్టాలలాగే కొత్త సవరణలను దేశ అధ్యక్షుడు కూడా ఆమోదించాల్సి ఉంది.

32 ఎ)

- దేశ అభివృద్ధికి, స్వాతంత్ర్యానికి స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు, వాళ్ల సమాన భాగస్వామ్యం అవసరమన్న దృక్పథంతో మీరు ఏకీభవిస్తారా?

(లేదా)

బి) భారత ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి పాత్రను ప్రశంసించండి?

33 ఈ క్రింది అంశాలను భారతదేశ పటంలో గుర్తించండి?

1) ముస్సోరి
2) ఊటీ
3) వింధ్య పర్వతాలు
4) హిమాలయ పర్వతాలు.

లేదా

1) కొంకణ్ తీరం
2) కోరమాండల్ తీరం
3) చిలక సరస్సు
4) రాణ్ ఆఫ్ కచ్.

ఈ క్రింది అంశాలను ప్రపంచ పటంలో గుర్తించండి. (7)

1) నానాజాతి సమితి ప్రధాన కార్యాలయం గల నగరం
2) అమెరికా అణుపరీక్షలు జరిపిన ప్రదేశం
3) బ్రిటన్ రాజధాని
4) హంగరీ

(లేదా)

1) హిమాలయ రాజ్యం
2) ఇటలీ రాజధాని
3) టర్కీ
4) అట్లాంటిక్ మహా సముద్రం

బ్లూ ప్రింట్

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | లక్ష్యాత్మక ప్రశ్నలు | అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు | స్వల్ప సమాధాన ప్రశ్నలు | వ్యాసరూప ప్రశ్నలు | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విషయ అవగాహన | | | | | | 40 |
| 2. | పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట | | | | | | 10 |
| 3. | సమాచార నైపుణ్యం | | | | | | 15 |
| 4. | సమకాలీన అంశాలపై అవగాహన- ప్రతిస్పందన | | | | | | 10 |
| 5. | పట నైపుణ్యం | | | | | | 15 |
| 6. | ప్రశంస- సున్నితత్వం | | | | | | 10 |
| | | 12 | 8 | 8 | 5 | 33 | 100 |
| | | 12×1=12 | 8×2=16 | 8×4=32 | 8×5=40 | | |

## మాదిరి ప్రశ్నపత్రం (4) సమాధానములు

(8)

1 ముంబై

2 అత్యధిక జనాభా : సిక్కిం (ఇది తప్పుగా చేయబడినది)

3 పారిశ్రామిక రంగం

4 బ్రహ్మపుత్ర

5 జలప్రవాహం

6 హర్యానా

7 98% (84.2+13.8%)

8 పశ్చిమ కనుమలు అవిచ్ఛిన్నంగా ఉన్నవి. తూర్పు కనుమలు విచ్ఛిన్నమై ఉన్నాయి.

9 ఆంధ్ర రాష్ట్రం

10 రక్తపంకిలమైన ఆదివారం : 1905 (ఇది రష్యా చరిత్రకు చెందినది)

11 రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు, రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా అంబేద్కర్ నియామకం

12 బాబ్రీ మసీదు కూల్చివేత

### సెక్షను:II

13 సజీవంగా జన్మించిన శిశువు 1 సం॥ పూర్తికాక ముందే మరణించిన సంఖ్యను "శిశుమరణాల రేటు" అంటారు.

14 ఆర్థిక సరళీకరణను ప్రవేశపెట్టినవారు పి.వి. నరసింహారావు

15 భూమిపై ... మాత్రమే మనకు హక్కులు ఇవ్వబడ్డాయి. భూగర్భ జలాలపై ఎవరికీ వ్యక్తిగత హక్కు లేదు. ఇవి అందరికీ చెందిన ఉమ్మడి వనరు.

16 మా గ్రామంలో గ్రామపంచాయితీ వారు కొళాయిల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. వాటర్ ప్లాంట్స్ ద్వారా కూడా తాగునీరు అమ్ముతున్నారు.

17 1) భూగోళం వేడెక్కడం - ప్రపంచానికి ఒక హెచ్చరిక

~~2) ప్రకృతిని కాపాడండి - భవిష్యత్తును~~

2) ప్రకృతిని పరిరక్షించండి- భవిష్యత్తును కాపాడుకోండి.

3) మంచు కరిగితే భూమి ఏడుస్తుంది.

4) చెట్లను పెంచు- పర్యావరణాన్ని పరిరక్షించు. (ఏవైనా రెండు నినాదాలు)

18\. సంకీర్ణ ప్రభుత్వంలో ఇతర పార్టీలు లేదా వ్యక్తులు తమ మద్దతు ఉపసంహరించుకుంటారేమో అనే భయంలో ఎలాంటి విధానాలను అమలు చేయకపోవడాన్ని "విధాన పక్షవాతం" అంటారు.

19 1) నాజీలు, యూదులను అరెస్టు చేసి శిక్షా శిబిరాలకు పంపేవారు

2) హోలోకాస్ట్ లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోనే 6 మిలియన్ల యూదులు చంపబడ్డారు.

3) యూదులను, నాజీలు వేరు చేసి చూసేవారు. ఎందుకనగా వారు అల్ప సంఖ్యాకులు

4) ఇప్పటికీ చాలా దేశాలలో కొంతమంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూస్తున్నారు.

20 a) బంగ్లాదేశ్

b) నెదర్లాండ్స్.


## సెక్షను: III

(9)

21 1) చిప్కో అనగా హత్తుకోవడం
2) ఈ ఉద్యమంలో స్థానిక మహిళలు ముఖ్య పాత్ర పోషించారు.
3) ఈ ఉద్యమానికి సుందర్‌లాల్ బహుగుణ నాయకత్వం వహించారు.
4) వ్యాపారులు చెట్లను నరకడాన్ని నిరసిస్తూ చెట్లకు వ్యాపారుల గొడ్డళ్ళకు మధ్య నిలిచారు.
5) ఈ ఉద్యమం ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైంది.

22 1) అభివృద్ధి చెందుతున్న దేశాలు నేలబొగ్గు వినియోగాన్ని తగ్గించుకోవాలని అభివృద్ధి చెందిన దేశాలు కోరుకుంటున్నాయి.
2) ఈ చర్యల వలన అధిక మొత్తంలో హరిత గృహ వాయువులు చేరుతున్నాయని వాదిస్తున్నారు.
3) అభివృద్ధి చెందుతున్న దేశాలు శిలాజ ఇంధనాలు వినియోగించకపోతే అది తమ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు
4) తమ పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అభివృద్ధి చెందిన దేశాలు వాదిస్తున్నాయి.

23




24 1) మా పాఠశాలలో సర్వే నిర్వహించాను.
2) 495 మందికి గాను 380 మంది పిల్లలు తక్కువ బరువు ఉన్నారు.
3) వారిలో చాలామంది అల్ప ఆదాయ వర్గాలవారు.
4) వారు పాలు పళ్ళు తీసుకోరు. కూరగాయలు చాలా తక్కువగా తీసుకుంటున్నారు.
5) మాంసం, గుడ్లు కూడా చాలా తక్కువగా తీసుకుంటున్నారు.
6) మధ్యాహ్న భోజన పథకం ద్వారా పోషకాహారాన్ని అందించడంలో తక్కువ బరువున్న పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గింది

25 1) బ్రిటీషువారు "విభజించు పాలించు" సిద్ధాంతాన్ని అనుసరించారు.
2) ముస్లింలను, ముస్లింలీగ్ ప్రజాశ్యకలను ప్రోత్సహించారు.
3) రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ముస్లింలు బ్రిటీషువారికి సంపూర్ణ మద్దతు ఇచ్చారు.
4) కాంగ్రెసు పార్టీ అనుసరించిన సంతృప్తి పరచడం అనే విధానం
5) భారత స్వాతంత్ర్య చట్టం కల్పించిన సదుపాయాలు
6) మత విద్వేషాలు.

26 a) పై గ్రాఫు యుద్ధ మరణాలను గురించి తెలుపుతున్నది.
b) రెండు ప్రపంచ యుద్ధాలు ఈ కాలం (1500-1999) లోనే జరిగాయి.
c) 109.7 మిలియన్లు
d) ~~16.2~~ ప్రతి వెయ్యిమందికి 16.2 మంది మరణించారు.

| | | |
|---|---|---|
| 27 | ఇంగ్లండులో ప్రధాన రాజకీయ పార్టీలు | లేబర్ పార్టీ, కన్సర్వేటివ్ పార్టీ. |
| | ఫాసిజాన్ని ప్రోత్సహించిన వారు | ముస్సోలిని. |

28. a) భోపాల్ దుర్ఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 1984 లో జరిగింది
b) సైలెంట్ వ్యాలీ ఉద్యమం కేరళలో ప్రారంభమైంది.

(10)

సెక్షను: IV

29 అ 1) భారతదేశ శీతోష్ణ స్థితిపై హిమాలయాలు తీవ్ర ప్రభావం చూపుతాయి.
2) భారత దేశానికి ఉత్తర భాగాన కోటగోడలాగా ఉండి మధ్య ఆసియా నుండి వీచే చలి గాలుల నుండి దేశాన్ని రక్షిస్తున్నాయి.
3) రుతుపవన వ్యవస్థకు [illegible] హిమాలయాలే కారణం
4) హిమాలయాలు లేనట్లయితే భారతదేశం ఉష్ణప్రాంతం అయిపోతుంది.
5) గంగా, సింధు, బ్రహ్మపుత్ర వంటి జీవనదులు హిమాలయాల నుండే పుడుతున్నాయి.
6) జీవనదులు పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నాయి.
7) ఈ జీవనదుల కలయిక వల్లనే గంగా- సింధు మైదానాలు ఏర్పడ్డాయి. ఇవి చాలా సారవంతమైనవి.
8) హిమాలయాలే లేకుంటే భారతదేశం ఎడారిగా మారిపోతుంది.

29 ఆ 1) ప్రపంచంలో ప్రతి దేశంలోను నైపుణ్యం కలిగినవారు అవసరం
2) అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి ప్రతిభావంతులను ఆకర్షిస్తున్నాయి
3) నిపుణులు మంచివేతనాలు పొందుతారు. జీవన ప్రమాణ స్థాయి మెరుగుపడింది.
4) నైపుణ్యం కలిగినవారికి అభివృద్ధి చెందిన దేశాల ప్రభుత్వాలు స్వాగతం పలుకుతున్నాయి.
5) నైపుణ్యం కలిగిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి కలిగిన అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాలకు వలస వెళుతున్నారు.
6) అభివృద్ధి చెందిన దేశాలు నిపుణులకు ఎక్కువ వేతనాలను ఇస్తున్నాయి.
7) నైపుణ్యంలేనివారు అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధి పొందలేరు.
8) అభివృద్ధి చెందిన దేశాలలో యంత్రాలు, శాస్త్ర పరిజ్ఞానంతోనే అన్నిరకాల పనులు జరుగుతాయి. కాబట్టి నిపుణులు మాత్రమే వారికి అవసరం.

30 1) రెండవ ప్రపంచం ముగిసేవరకు బ్రిటన్ అగ్రరాజ్యంగా ఉండేది.
అ) 2) రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా, సోవియట్ రష్యాలు రెండు శక్తి కూటములుగా ఏర్పడ్డాయి.
3) అధికారాలు అమెరికా, రష్యాలకు బదిలీ అయ్యాయి.
4) అమెరికా పెట్టుబడిదారీ కూటమికి నాయకత్వం వహించింది.
5) రష్యా సామ్యవాద కూటమికి నాయకత్వం వహించింది.
6) బ్రిటన్ మూడవ స్థానానికి పడిపోయింది.
7) సోవియట్ యూనియన్ 1991 లో విచ్ఛిన్నం అయింది.
8) ప్రస్తుతం అమెరికా ఒక్కటే ప్రపంచ అగ్రరాజ్యంగా వెలుగొందుతోంది.

31 అ. 1) 2004 వరకు కేంద్రంలో అన్నీ ప్రభుత్వాలు సంకీర్ణ ప్రభుత్వాలే.
2) ప్రాంతీయ, జాతీయ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి.

3) అన్ని రాజకీయ పార్టీలకు ఉమ్మడి కార్యాచరణ ఉంటుంది.
4) ఏ పార్టీ కూడా భిన్నమైన అజెండాను కలిగి ఉండదు.
5) భావసారూప్యత కలిగిన రెండుకన్నా ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే దానిని 'సంకీర్ణ ప్రభుత్వం' అంటారు.
6) సంకీర్ణ ప్రభుత్వాలు విధాన పక్షవాతంతో బాధపడుతున్నాయి.
7) చాలా సంకీర్ణ ప్రభుత్వాలు పూర్తికాలం కొనసాగలేదు.
8) అందువలన సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అస్థిరతకు దారితీస్తాయని చెబుతారు.

31 అ.
1) సవరణ అనగా మార్పులు-చేర్పులు చేయడం అని అర్థం.
2) రాజ్యాంగ సవరణ మూడు పద్ధతులలో జరుగుతుంది.
3) <u>సాధారణ మెజారిటీ</u>:- పార్లమెంటు ఉభయ సభలకు హాజరైన వారిలో 50% కన్నా ఎక్కువ మంది ఆమోదంతో చేసే సవరణ.
<u>ఉదా</u>:- కొత్త రాష్ట్రాల ఏర్పాటు.
4) <u>ప్రత్యేక మెజారిటీ</u>:- ఉభయ సభలలో వేర్వేరుగా 2/3 వంతు మంది హాజరైన వారిలో 2/3 వంతు మంది ఆమోదంతో జరిగే రాజ్యాంగ సవరణ.
<u>ఉదా</u>:- ప్రాథమిక హక్కులు.
5) <u>ప్రత్యేక మెజారిటీ మరియు రాష్ట్రాల సమ్మతం</u>:- పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీతో పాటు సగం రాష్ట్రాల సమ్మతంతో జరిగే రాజ్యాంగ సవరణ.
6) అంతిమంగా రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగ సవరణ చట్టంగా మారుతుంది.
7) మొదటి రాజ్యాంగ సవరణ 1950లో జరిగింది.
8) 2020 జనవరి నాటికి 104 రాజ్యాంగ సవరణలు జరిగాయి.

30 అ.
1) ఆర్థిక మాంద్యం జర్మనీపై తీవ్ర ప్రభావం చూపింది.
2) 1932 నాటికి నిరుద్యోగం 32% గా ఉంది.
3) నిరుద్యోగులైన యువకులు ప్లకార్డులు ధరించి 'ఏపనిచేయడానికైనా సిద్ధం' అని రాసారు.
4) ఉద్యోగాలు దొరకని పక్షంలో వారు నేరాలకు పాల్పడ్డారు.
5) వేతన ఉద్యోగులు, పెన్షన్ దారుల పొదుపు సొమ్ము కరిగిపోయింది.
6) వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడంతో రైతులు నష్టపోయారు.
7) ఈ పరిస్థితులు హిట్లర్‌కు, నాజీ పార్టీకి మేలు జరిగింది.
8) ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారికి ఉపాధి కల్పిస్తానని హిట్లర్ హామీ ఇచ్చాడు
9) 1932 ఎన్నికలలో నాజీపార్టీ 37% సీట్లలో విజయం సాధించింది.
10) 1933 లో హిట్లర్ జర్మన్ ఛాన్సలర్ అయ్యాడు.

32 అ.
1) అవును. నేను ఏకీభవిస్తాను.
2) దేశాభివృద్ధికి స్త్రీ, పురుషుల సమాన భాగస్వామ్యం తప్పనిసరి.
3) చైనాలో మహిళల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడు.
4) భారత స్వతంత్ర ఉద్యమంలో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.
5) మహిళలు అన్ని రంగాలలోను తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు
6) భారత రాజ్యాంగం కూడా మహిళలకు సమాన హక్కులు మరియు అవకాశాలు కల్పించింది.
7) స్వేచ్ఛను అనుభవించడానికి సమానత్వ భావన ముఖ్యమైనది
8) కనుక మహిళల భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పవచ్చు.

32 ఐ)
1) నెహ్రూ మరణానంతరం లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని అయ్యారు.
2) వరుస సమస్యలతో పరీక్ష ఎదుర్కొన్నాడు. (12)
3) తమిళనాడు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఉద్యమం DMK ఆధ్వర్యంలో మొదలైంది
4) హిందీ వ్యతిరేక ఉద్యమం జాతి ఐక్యతకు ముప్పుగా మారింది.
5) 1965లో కాశ్మీరు విషయమై పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభమైంది.
6) శాస్త్రి కాలంలో భారత్-పాక్ మధ్య తాష్కెంట్ ఒప్పందం కుదిరింది. యుద్ధం ముగిసింది.
7) ఇతను ఒక గొప్ప రాజనీతిజ్ఞుడు. జై జవాన్ జై కిసాన్ నినాదాన్నిచ్చాడు
8) అన్ని సమస్యలను ఓర్పుతో పరిష్కరించగలిగాడు

33.

